మహనీయుడు భగత్‌సింగ్..

భగత్‌సింగ్, సుఖ్‌దేశ్, రాజ్‌గురుల పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్

భోలక్‌పూర్ హౌజ్ వద్ద భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనాయకుడు జయసింహ

ఆదయ్యనగర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కవాడిగూడ, మార్చి 23 : భరతమాత బానిస సంకెళ్ళను తెంచేందుకు ఉరికొయ్యను ముద్దాడిన మహనీయుడు భగత్‌సింగ్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, సుఖ్‌దేశ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా ఆదివారం భోలక్‌పూర్ హౌజ్ వద్ద నిర్వహించిన షహీద్ దివస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. దేశం కోసం కుటుంబాలను వదులుకొని ప్రాణత్యాగం చేసిన మహనీయులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులను ఎన్నటికీ మరచిపోరాదన్నారు. వారి పోరాట పటిమను భవిష్యత్ తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బింగి నవీన్, నాయకులు ప్రభాకర్, నవీన్, గోవింద్, సాయి, శివ, కృష్ణ, ప్రవీణ్, రాముయాదవ్, సుమన్, భీమ్, మహేశ్, మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

- కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ ఏవీ కళాశాల చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్వగోపి ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతిని పురస్కరించుకొని షహీద్ దివస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రమేశ్, సిరిగిరిశ్యామ్, సత్తి, అరుణ్, వెంకటేశ్, నారి, చెన్నయ్య, యాదగిరి, సోమేశ్, బాలయ్య, ముధు, శివ, విజయ్‌కుమార్, అభి, సాండీ, తదితరులు పాల్గొన్నారు.
- మారేడ్‌పల్లి : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, తమ ప్రాణాలు అర్పించిన యోధులు అనేకమంది ఉన్నారని, వారిలో భగత్ సింగ్ ఒకరని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మోండా డివిజన్, ఆదయ్యనగర్‌లోని 18 టెంపుల్స్ పక్కనే గల హాల్‌లో షహీద్ భగత్‌సింగ్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఆయన.. భగత్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన యువతను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, శ్రీకాంత్, ప్రమోద్, సత్యనారాయణ, అమర్, శ్రీనాథ్, నిర్వాహకులు నరేన్, లోకేశ్, వంశీకృష్ణ, మనోజ్, అం కిత్ రెడ్డి, లక్ష్మణ్, టిల్లు, చందు పాల్గొన్నారు.
- బొల్లారం : కంటోన్మెంట్ న్యూ బోయిన్‌పల్లి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,, మద్ది భాస్కర్‌రెడి, మల్లేశ్ యాదవ్, దాదా రావు, కృష్ణ. ప్రకాశ్ యాదవ్, ముత్యాలు, కరణ్ సింగ్, సాయిలు పాల్గొన్నారు.

దోమలగూడ ఏవీ కళాశాల చౌరస్తాలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించిన వీఎస్ఆర్ , తదితరులు

భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్ దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన జంపన ప్రతాప్, సభ్యులు

మల్లన్న దేవాలయానికి పల్లకి బహూకరణ

కవాడిగూడ, మార్చి 23 : భోలక్‌పూర్ బాకారంలోని చారిత్రక మల్లన్న స్వామివారి ఊరేగింపుకోసం భక్తుడు సతీశ్ ప్రత్యేకంగా తయారు చేసిన పల్లకిని దేవాలయానికి బహూకరించారు. వేద పండితులు మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూ జలు నిర్వహించిన అనంతరం పల్లకిని ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు నిర్వహించే సమయంలో స్వామివారిని పల్లకిలో ఊరేగించి భక్తులందరూ దర్శించుకునేలా అవాకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సతీశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఊర్మిల, భక్తులు నవీన్, ముదిగొండ మురళి, సురేశ్‌కుమార్, రామానందరెడ్డి, రాజు, జ్ఞానేశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ..

ముషీరాబాద్, మార్చి 23: నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగాలపై ఆదివారం రాంనగర్, పార్సిగుట్ట ప్రాంతాల్లో అప్సా -టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెంటర్ మేనేజర్ షేఖ్‌మౌల మాట్లాడుతూ.. చదువుకు తగిన ఉద్యోగం రావాలంటే తగిన నైపుణ్యం పెంపొందించుకోవాలని, పేద, మధ్య తరగతి యువతీ యువకులకు ఉపాధి కలిపించడానికి టెక్ మహీంద్రా ఫౌండేషన్ సామాజిక విభాగంలో భాగంగా ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కలిపించాలనే ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ శిక్షణ, అడ్వాన్స్ ఎక్సెల్, టాలీ ప్రైమ్, పవర్, టైపింగ్, ఆంగ్లంలో మాట్లాడే నేర్పు, ఇంటర్ నెట్ పరిజ్ఞానం, నైపుణ్యత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతి పాస్, ఇంటర్, డిగ్రీ ఫెయిల్ లేదా పాస్ అయినవారికి మూడు నెలల శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఇతర వివరాలకు అప్స టెక్ మహీంద్రా స్మార్ట్ శిక్షణ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి

బాలానగర్, మార్చి 23 : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అ న్నారు. ఆదివారం జాగృతి షైన్ కాలనీలో పర్యటించారు. కాలనీవాసులు రోడ్డు వే యాలని, శానిటేషన్ సమస్య , వరద నీటి స మస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ దృష్టి కి తీసుకోవచ్చారు. దాంతో సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, శం కర్ రెడ్డి, విద్య, శ్రీనివాస్, శాలిని ప్రసాద్, దీ క్షిత్, గౌరీశంకర్, విష్ణుప్రియ, ప్రశాంత్, వి జ య, మల్లేశ్ యాదవ్, రమణ పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో పర్యటించి నాలా వారివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, తదితరులు

నాలాల పరీవాహక ప్రజల ఇబ్బందులను నివారించాలి

సికింద్రాబాద్, మార్చి 23 : నాలాల పరీవాహక ప్రజలకు ఏ ఇబ్బందీ కలుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం బౌద్ధనగర్ డివిజన్‌లోని అంబర్‌నగర్ నాలాను కార్పొరేటర్ కంది శైలజ, ఇతర నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. నాలా పుడిక పనులను వెంటనే చేపట్టాలని, అదే విధంగా ప్రజల భద్రతకు ఇబ్బంది కలుగకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

బౌద్ధనగర్‌లో ఇఫ్తార్..

బౌద్ధనగర్‌లో ఆదివారం సాయంత్రం స్థానిక బీఆర్ఎస్ నేతలు, ముస్లిం మైనారిటీ ప్రముఖులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ , కార్పొరేటర్ కంది శైలజ, మైనారిటీ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, మార్చి23

బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తాం..

చిక్కడపల్లి, మార్చి 23: గాంధీనగర్ డివిజన్, వీవీగిరి నగర్ బస్తీ వాసుల సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీవీగిరి నగర్ బస్తీవాసులు ఆదివారం కార్పొరేటర్ పావనీని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వీవీగిరి నగర్‌లో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ భవనంపై మరో అంతస్తు నిర్మించి, బస్తీలోని యువతకు ఉపయోగకరంగా ఉండేందుకు జిమ్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీ వాసులు తన దృష్టి కి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, బస్తీ నాయకులు శ్రీనివాస్, కుమార్, సాయికుమార్, రాజేశ్, సాయి తరుణ్, భరత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర ప్రారంభం

జెండా ఊపి చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న ఉద్యమకారుల నాయకులు

సికింద్రాబాద్, మార్చి 23: తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కోసం కమిటీ వేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. నెలకు రూ.25,000 పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న సికింద్రాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశంను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం ఉమ్మడి కరీంనగర్, వరంగల్‌కు రెండు రోజుల చైతన్య బస్ యాత్ర మౌలాలి రాష్ట్ర కార్యాలయం నుండి ఆదివారం బయలుదేరింది. ఈ యాత్రను 1969 ఉద్యమకారులు స్వామి సుదర్శన్ యాదవ్, శివకుమార్‌లు జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లూరి అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి, వీర స్వామి, గగన్ కుమార్, జానకిరెడ్డి, జ్యోతి రెడ్డి, దయానంద్, ఆర్కే భూపాల్, జగన్, అంజయ్య, భాస్కర్, చారి, శ్రీధర్, కమిటీ సభ్యుల బృందం బయలుదేరింది.

'ప్రభాత కిరణాలు' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి , తదితరులు

ముషీరాబాద్, మార్చి 23: ప్రపంచంలో ఏదైనా నశించిపోతుందేమో కానీ పుస్తకం కలకాలం నిలిచిపోతుందని ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో గుండవరం ప్రభాకర్‌రావు రచించిన ప్రభాత కిరణాలు పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభాత కిరణాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. పద్యాన్ని వచనంలోకి మార్చడం సులభమేమో, వచనాన్ని పద్యములోకి మార్చడం అంత సులువు కాదని, అలాంటి గొప్ప పనిని చంద్రశేఖర రావు చేశారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుండవరం దేవి ప్రసాద్‌రావు , డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, కాంచనపల్లి గోవర్ధన్ రాజు, గుండవరం ప్రభాకర్ రావు, గేయ రచయిత మౌనశ్రీ మ ల్లిక్, రాధా కుసుమ, హరికిషన్, డాక్టర్ రా మారావు, సూర్యప్రకాశ్ రావు, డి.సి.న రసింహులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బొల్లారం, మార్చి 23: ఎండాకాలం నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం శ్రీ గణేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడ్ బండ్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవసేవే మా ధవ సేవ అని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్క రూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రజల సౌకర్యార్థం శ్రీగణేశ్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గం నలుమూల లా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చిక్కడపల్లి, మార్చి 23: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హా మీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివా రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి రాంరె డ్డిలు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ ఉద్యమకారులకు మేలు జరుగుతుందని అనుకున్నాం కానీ ని రాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన వి ధంగా ఉద్యమకారులకు స్థలం కేటాయించాలని. 25వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఉద్యమకారులకు ఎలాంటి హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో నాయకులు సోమన్న, పద్మ, నాయకులు రంగారెడ్డి, ఆనంద్, బత్తుల సోమన్న, రాజేంద్రప్రసాద్, మొహన్ బైరాగి, యాదగిరి, మానవి, పద్మ, సుదర్శన్, చంద్రన్నప్రసాద్ , ఉపన్ , శంకర్రావు, సాయిలు, బాబు , తదితరులు పాల్గొన్నారు.

అమరుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

మారేడ్‌పల్లి, మార్చి 23 : గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల చిత్రపటాలకు ఆదివారం పికెట్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకు లు రొట్టెల సునీల్ మాదిగ, ఆనంద్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళిత సం ఘాల నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్‌లో కీలక పాత్ర పోషిస్తూ...ఉద్యమంలో జాతికి సేవలు అందించిన సామాజిక ఉద్యమకారుడు ప్రసాద్ మాదిగను సన్మానించారు. ఈ కార్యక్రమం రాజమల్లేశ్, సాయికుమార్, భాస్కర్, రాంబాబు, ధనంజయ్, శత్రు, నల్ల రాజు, రోషన్, గోనె రామ్, సురేశ్,నర్సింగ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎర్త్ అవర్ కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న మక్తాల ఫౌండేషన్ ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు

బేగంపేట్, మార్చి 23: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మక్తల జలంధర్ గౌడ్ అన్నారు. మక్తల ఫౌండేషన్ గ్రీనరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 8.30 నుంచి 9.30గంటల వరకు సికింద్రాబాద్ సోమసుందరం స్ట్రీట్, జనరల్ బజార్ అంజలి థియేటర్ ప్రాంతాల్లో ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమసుందరం స్ట్రీట్, జనరల్ బజార్ అంజలి థియేటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం 'నేను భూమిని జాగ్రత్తగా చూసుకోవడానికి నా వంతు కృషి చేస్తానని, నేను భూమిని చాలా శుభ్రంగా ఉంచుతానని, నేలపై చెత్త వేయకుండా, జంతువులను జాగ్రత్తగా చూసుకుంటానని , ఆరోగ్యవంతమైన జీవితం కోసం మరిన్ని మొక్కలు, పూలు, చెట్లను పెంచుతానని, పరిసరాలను శుభ్రంగా ఉంచుతానని అందరిచే ప్రతిజ్ఞ చేయించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్లోబల్ వార్మింగ్‌తో రోజురోజుకూ పర్యావరణం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశా రు. పరిస్థితి ఇలాగే ఉంటే ప్రపంచంలో మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ఇటీవల ఓ ప్రముఖ దిన పత్రికలో స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవడానికి గంటకు రూ. 5000 అవుతుందని కథనం వచ్చిందని, ఇది ఎంతో ఆందోళన చెందవలసిన విషయమన్నారు. ఇప్పటికైనా ఆక్సిజన్ పెంచే విధంగా ప్రజలు ప్రతి ఇంటిలో, కార్యాలయంలో, ప్రతి షాప్ వద్ద రెండు మొక్కలు పెట్టుకునే విధంగా గ్రీనర్ చట్టాన్ని తీ సుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని, నీటి నిల్వలను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రకాశ్, భాస్కర్, వెంకటేశ్, వెంకటచారి, ఆంజనేయులు, సీఎస్ రాజేశ్, పోశెట్టి, కిరణ్, శ్రీనివాస్, నరేశ్, శ్రీధర్, రాంచందర్, క్రితిక్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో పోలీస్, మీడియా జట్టుల క్రికెట్ పోటీలు..

బొల్లారం, మార్చి 23: కంటోన్మెంట్ మీడియా, బోయిన్‌పల్లి పోలీస్ క్రికెట్ టీం జట్ల మధ్య 15 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ బోయిన్‌పల్లి క్రికెట్ మైదానంలో జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ మ్యాచ్‌ను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ ప్రారంభించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ జట్టు 15 ఓవర్లలో 96 పరుగులు చేసింది. 97 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన మీడియా జట్టు 86 పరుగులు చేసింది. పోలీసుల జట్టులో సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అన్నమయ్యపురంలో..

మాదాపూర్ : అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ డా. శోభరాజు ఆధ్వర్యంలో ఆదివారం నృత్యప్రియ డాన్స్ అకాడమీ గురువు స్వప్న కృష్ణమోహన్ శిష్య బృందం కశ్వి, హన్షిత, జాన్వి, యశస్విని, నిత్య తేజస్వి, భవ్య, ఆద్య, హషిక, హంసిని, తన్వి, జోషిత, నిత్యశ్రీ, రుగ్వేద, శ్రేష్ఠ, చార్వి, కీర్తనల ప్రదర్శన అలరించింది.

పుస్తకాలు చదివి..చరిత్ర తెలుసుకోవాలి

సభలో మాట్లాడుతున్న సినీ నటుడు అజయ్ ఘోష్

చిక్కడపల్లి, మార్చి 23: పుస్తకాలు చదివి.. చరిత్ర తెలుసుకోవాలని ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్ అన్నారు. తెలంగాణ యువజన, సాంస్కృతిక , టూరిజం శాఖల సహకారంతో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ యువజన క్రీడోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటులు అజయ్ ఘోష్ మాట్లాడుతూ .. డ్రగ్స్, మతం, మత్తు చాలా ప్రమాదకరమని, వాటి మత్తులో పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు అర్పించిన మహనీయుల చరిత్రలు చదివితే ఏది నిజం, ఏది అబద్ధం అనేది తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగాక్రికెట్, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, కబడ్డీ క్రీడల్లో విజయం సాధించిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సినీ దర్శకులు బాబ్జీ, వాలీబాల్ జాతీయ మాజీ క్రీడాకారుడు కిరణ్‌రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, శ్రీనివాస్, గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యకుమార్, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు శ్రీనివాసరావు, మహేందర్, డీవైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు హష్మీ, జావిద్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్‌రెడ్డి, నాయకులు పవన్, నాగేందర్, దేవేందర్, స్టాలిన్, వీరేందర్, ప్రశాంత్ హష్మిత, చరణ్‌శ్రీ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

బన్సీలాల్‌పేట్, మార్చి 23 : పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఫుట్‌పాత్‌లపై నివసించే నిరాశ్రయుల వద్దకు వెళ్లి అన్నదానం నిర్వహించామని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పావని తెలిపారు. నగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై దయనీయ స్థితుల్లో అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులు, సంచారజాతులకు చెందిన పేద ప్రజలు జీవనం సాగిస్తున్నారని, నిలువనీడ లేక ఎండాకాలం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి అభాగ్యులకు ఒక్కపూటైనా ఆకలి తీర్చాలనే ప్రయత్నంతో నగర విధుల్లో వాహనాలపై తిరుగుతూ వారికి ఆహారం అందించి ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కార్యక్రమములో సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

అడ్డగుట్ట, మార్చి 23 : ఎండాకాలంలో ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ పరిధిలోని డీ సెక్షన్‌లో ప్రజల సౌకర్యార్థం పవర్ బోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో బస్తీ, కాలనీల ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల శ్రీనివాస్, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, అమర్ బాన్సుడే, దేవయ్య, నర్సింగ్ ,మహమ్మ ద్, అయోధ్య, రమ, భాగ్య పాల్గొన్నారు.